బాబూ మూవీస్ వారు సగర్వంగా సమర్పించు

తేనె మనసులు

ఈస్ట్‌మన్ కలర్



వెల
20
పైసలు

తోటి మనిషికి అపకారం చేసినవాడికి, ఆ అపకారి వల్లనే ఉపకారం పొందడంకన్న కఠినతరమైన దండన మరొకటి వుండదు. అంతకన్న హింస ఉండదు. స్వర్గ నరకా లనేవి వేరే ఎక్కడో లేవనీ, మన చేతలలోనే మన అనుభవాలలోనే వాటిని అర్థంచేసుకునే మనసులలోనే ఉన్నాయనీ అనిపిస్తుంది.

ఒకానొక నరసరాజుగారు తన కూతురు పెళ్లి ఆగిపో తుందన్న భయంతో మరొక ఆడపిల్ల తండ్రి శ్రీనివాసరావు దగ్గర డబ్బు దొంగతనంచేశాడు. దానివల్ల ఆ యింట్లో పీటలమీద పెళ్ళి ఆగిపోయింది. ఆఫీసు జీతాల సొమ్ము 20 వేలు ఎవరో ఎత్తుకుపోయారంటే ఎవ్వరూ నమ్మరన్న భయంతో శ్రీనివాసరావు భార్యాబిడ్డలను వదిలి పరారీ అయిపోయాడు. అతని కూతురు భానుమతి తల్లిని వెంట బెట్టుకుని పట్నంవెళ్లి జీవనోపాధికోసం ఒక కంపెనీలో సెక్రటరీగా చేరింది.

ఇటు నరసరాజుగారు దొంగసొమ్ముతో పెళ్లి జరిపించినా, అది ఫలించలేదు. అల్లుడు చిట్టిబాబు అమెరికానుంచి రాగానే తన ఫాయాకి "ముద్దపప్పు" సీత పనికిరాదని ఇల్లు వెళ్లగొట్టాడు.

ఉద్దేశపూర్వకంగానే విధి ఆ అమ్మాయిని ఈ అమ్మాయిని ఒకచోట చేర్చింది.

పెళ్ళిపీటలమీద లేచి వెళ్ళిపోతూ ముఖమన్నా చూడ కుండా భానుమతిని కాలదన్నిపోయిన బసవరాజు. పట్నంలో ఆమె ముఖంచూసి చాలా అందంగా ఉందను కుని ప్రేమించాడు. తాళి కట్టకపోయినా అతనే భర్త అని నిశ్చయించుకున్న ఇల్లాలు ప్రియురాలై ప్రేమ కథ నడపసాగింది. ఈ స్థితిలో ఆమె కంపెనీ ముఖ్య అధికారిగా వచ్చిన చిట్టిబాబు ఆమెను చూసి మోజుపడి వెంటబడి లొంగదీసుకోబోయాడు. అతనే తన పక్కింటి స్నేహితు రాలు సీత భర్త అనీ అమె కన్యాయంచేసి తనవెంట బడ్డాడనీ తెలియగానే, భానుమతి తోటి ఇల్లాలి కాపరం నిలబెట్ట నిశ్చయించింది. చిట్టిబాబును లొంగదీయడం కోసం ఆమె లొంగినట్టు నటిస్తూ ఒక పన్నాగం పన్నింది. తనవల్ల ఈ దుస్థితికివచ్చిన భానుమతే తన కూతురు జీవితం బాగుచేస్తూవుంటే, అపకారి నరసరాజు నిస్సహాయుడై ఈ ఉపకారం పొందసాగాడు. ఆమె ఈప్రయత్నంలో ఉండగా, ఆమెకు మనసిచ్చి పుచ్చుకున్న "తాళికట్టని భర్త" బసవ రాజు ఆమెను అపార్థం చేసుకుని పగబట్టాడు.

భానుమతి ఈ నలుగురి జీవిత సమస్యలను ఎంత సాహసంతో చక్కబెట్టినదీ, అది ఎదురుతిరిగిన పట్టంలో ప్రాణప్రమాదాలను ఎలా ఎదుర్కొన్నదీ ఈ చిత్రం పతాక సన్నివేశాలలో అత్యంత ఉత్తేజకరంగా చిత్రించారు. కొత్తనటులు ఈ పాత్రలలో జీవిస్తూవుంటే, మీకిది కథగా కల్పనగాతోచదు. సినిమా అన్న భ్రాంతి చెరిగిపోయి మీరూ ఈ జీవితంలో భాగస్వాములన్న భావన కలుగుతుంది. వారి ఆనందానుభూతులు, వారి సుఖదుఃఖాలు, భయాం దోళనలు మీ గుండెలలో స్పందిస్తాయి. వారి కన్నీరు మీ కంట నిలుస్తుంది. వారి నవ్వులు మీ మనసులలో పూస్తాయి. వారి పాటలు మీ గుండెలలో మారుమోగుతాయి.

చలనచిత్ర చరిత్రలో మీరు ఎన్నడూ ఎరగని అద్భుత మైన అపూర్వమైన అనుభూతిని పొందాలంటే ఈ కథ పూర్తిగా తెలుసుకోవడానికి ప్రయత్నించకండి. మీ కుటుం బంతో ఈ చిత్రంచూసి ఆనందించండి.



సీత : చందమామా అందాలమామా—

నీ ఎదుట నేను
వారెదుట నీవు
మా ఎదుట ఓ మామ ఎప్పుడుంటావు

పెళ్ళిచూపులకు వారొచ్చారు
చూడాలని నే ఓరగ జూశా
వల్లమాలిన సిగ్గొచ్చింది
కన్నులదాకా కన్నులు పోక
మగసిరి ఎడదనె చూశాను
తలదాచుకొనుట కడి చాలన్నాను ॥నీ ఎదుట॥

భాను : పెళ్ళి చూపులలో బిగుసుకొని
పేరేమి? నీ చదువేమి?
నను ప్రేమిస్తావా? వయసెంత?
అని అడిగారా? అసలొచ్చారా?
నాలో వారు ఏం చూశారో
నావా రయ్యారు .... అందులకే
మా ఇద్దరి జంట అపురూపం అంట ॥నీ ఎదుట॥

సీత : చల్లని వెన్నెల దొరవంటారు
తియ్యని నవ్వుల సిరివంటారు



భాను : ఆ వెన్నెలలోని వేడిగాడ్పులు
నవ్వులలోని నిప్పురవ్వలు
అనుభవించి అనమంటాను
వయసుకు వైరివి నీవంటాను ॥నీ ఎదుట॥

సీత : చందమామా! అందాలమామా.

చిట్టి: దివినుండి భువికి దిగివచ్చె దిగివచ్చె
పారిజాతమే నీవై నీవై

సీత: గుడిలోని ప్రతిమ వచ్చింది వచ్చింది
కోటి ప్రభలతో నీవై నీవై ॥దివినుండి॥

చిట్టి: అందని జాబిలి అందాలు పొందాలి
అనుకున్నా నొకనాడు ఆనాడు
అందిన జాబిలి పొందులో అందాలు
పొందాను ఈ నాడు ఈ నాడు ॥దివినుండి॥

సీత: కనరాని దేవుని కనుల చూడాలని
కలగంటి నొకనాడు ఆనాడు
కల నిజముచేసి – కౌగిలిలో చేర్చి
కరిగించె ఈ నాడు ఈ నాడు ॥గుడిలోని॥

సీత: కడలిలో పుట్టావు - అలలపై తేలావు
నురగవై వచ్చావు ఎందుకో?

చిట్టి: కడలి అంచువు - నిన్ను
కలిసి నీ ఒడిలో -
ఒరిగి కరగాలనే ఆశతో ॥దివినుండి॥





రాజా : ఏమమ్మా ! నిన్నేనమ్మా !
ఏలాగున్నావు ?

భాను : ఏదోలెండి ! మీ దయవల్ల
ఈలాగున్నాను.

రాజా : అలాగంటే ఏలాగండి
అయిన వాళ్లని అడిగాము

భాను : అంతేలెండి ! అంతకుమించి
ఏదో - ఏదో వుందని అన్నానా ?

రాజా : నడపకు నడపకు అమ్మయ్యో
నడిచావంటే అమ్మయ్యో
నడుమే నలిగి పోతుంది - నీ
నడుమే నలిగి పోతుంది

భాను : పొగడకు - పొగడకు అయ్యయ్యో
పొగిడారంటే అయ్యయ్యో
మనిషే వెగటై పోతారు -
మనిషే వెగటై పోతారు.

రాజా : చూడకు ! అలా చూడకు !
చూశావంటే ఏదోఏదో అవుతోంది
ఎదలో ప్రేమే పుడుతోంది.

భాను : పుట్టనీ ! పాపం పుట్టనీ !
ప్రేమే పుడితే పెంచేదాన్ని నేనున్నా
లాలించేదాన్ని నేనున్నా
జో జో జో .... జో జో జో.

భాను : one–two–three–four–five–six–seven–eight
మాస్టారూ – డ్రిల్ మాస్టారూ.
8–7–6–5–4–3–2–1
మానేస్తారా? ఇక మానేస్తారా ?
ఉద్యోగం ఇస్తాము చేస్తారా? ఒక
ఉద్యోగం ఇస్తాము చేస్తారా ?

ఒళ్లువంచి పనిచేయాలి
మెదడుకు పదును పెట్టాలి

రాజు : అమ్మయ్యో! మెదడే ?!

భాను : అది లేకున్నా ఫరవాలేదు
మీకు తోడుగా వుంటాను.

రాజు : అమ్మయ్య! ఉంటారా ?

భాను : మెలకువగా పనిచేశారంటే
మీరే దొరలా వస్తారు....

రాజు : మరి జీతం ?

భాను : నెలకు ముప్పయి రోజులు జీతం
రోజుకు రెండే పూటలు బత్తెం

రాజు : చిత్తం!



భాను : పూటపూటకు పని వుంటుంది
నాలుగు రోజులు సెలవుంది

రాజు : సెలవుల్లో ఏంచేయాలి ?

భాను : మా కొలువుననే మీరుండాలి
మా కనుసన్నలలో మెలగాలి

రాజు : దానికి జీతం ?

భాను : నా జీవితం....

అనాదిగా జరుగుతున్న అన్యాయం ఇదిలే!
అదేమిటో! ఆడదంటె మగవాడికి అలుసులే ॥అనాదిగా॥

ఎవడో ఒకడన్నాడని
అదియే ప్రజా వాక్యమని
అగ్నివంటి అర్ధాంగిని అడవికంపె రాముడు
శ్రీ రాముడు ॥అనాదిగా॥

జూదమాడి ఒకరాజు ఆలి నోడినాడు
సత్యం సత్యమని ఒక మగడు సతిని అమ్మినాడు
అదేమిటో ఆడదంటె మగవాడికి అలుసులే ॥అనాదిగా॥

కాలం మారిందన్నారు
నంఘం మారిందన్నారు
మారలేదు మారలేదు
మగవారి మనసులు
ఈ మనసులేని చేతలు ॥అనాదిగా॥



చిట్టి : ఏం? ఎందుకని?
ఈ సిగ్గెందుకని?
ఆలు-మగల మధ్యనున్నది
ఎవరికి తెలియదని? ॥ఏం?॥

దీపముంటే సిగ్గంటివి
చీకటైనా సిగ్గెందుకు?
మొగ్గ విరిసే తీరాలి
సిగ్గు విడిచేపోవాలి ॥ఏం?॥

ఈ గదిలో నీ హృదిలో
కౌగిలిలో ఈ బిగిలో
ఏలావుందో, ఏమౌతూందో
ఏం చేయాలని నీకుందో — చెప్పు —

సీత : ఊఁహు! ॥ఏం?॥

భాను : పక్కన చేరాడా? చెల్లి
చెక్కిలి నొక్కాడా?
ఇక్కడనా? చెక్కిలినా?
ఏమిటిదీ? గిల్లినదా?
పంటికి గోటికి తేడాలేదా
ఎందుకులే ఈ బుకాయింపులు ॥ఏం?॥



పగటివేషం నాదమ్మా
రాత్రి నాటకం నీదమ్మా
అందుకని....

సీత : అందుకని?!

భాను : నువ్వు చేసినదంతా చెప్పాలి
నే చెప్పినట్లు నువ్వు చేయాలి ॥ఏం?॥

అంతా కొత్త తారలే నటించిన తొలి తెలుగు సంచలన చిత్రం

'తేనెమనసులు'కు కొత్త నటులు కావాలని బాబూ మువీస్ వారు ఒకే ఒక్కసారి ప్రకటన చేయగానే నాలుగైదు వారాలలో ఐదువేలమంది ఫొటోలతో దరఖాస్తులు పంపారు. వారిలో ఔత్సాహికనటులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఏడెనిమిది వందల జీతం తెచ్చుకునే పెద్ద ఉద్యోగస్థులు ఎందరో ఉన్నారు.

వీరిలోనుండి నూటయాభైమందిని ఎన్నికచేసి వారికి మద్రాసు, హైదరాబాదులలో స్క్రీన్‌టెస్టులు తీశారు. అంటే ఒక్కొక్కరిచేత ఒక్కొక్క ఘట్టం నటింపచేసి సినిమా తీశారు. ఆ చిత్రాలన్నిటిని రెండు వారాలపాటు తిరిగి ప్రదర్శించి చూసి వారిలో పన్నెండుగురిని ఎన్నుకున్నారు. వీరుకాక అర్హులు సమర్థులు ఇంకా ఎందరో ఉన్నారు.

'తేనెమనసులు' కథ దృష్ట్యా అందులో పాత్రలకు తగిన వారిని ఎన్నుకోవాలి కాబట్టి, అది ఒక ప్రధాన సూత్రంగా ఈ పన్నెండుగురి ఎన్నిక జరిగింది. వీరిలో కొందరికి రంగస్థల అనుభవం వుంది. కొందరికి లేదు.

అందరికీ దర్శకుడు సుబ్బారావు, కో డైరెక్టర్ విశ్వనాథ్, నృత్య దర్శకుడు హీరాలాల్ మూడు నాలుగు మాసాల పాటు శిక్షణ ఇచ్చారు. కూర్చోనడం, లేవడం, నడవడం దగ్గరనుండి నృత్యాలవరకూ నేర్పారు. సంభాషణలు చెప్పడం, నటించడం రెండూ పరస్పర సమన్వయంతో నడపడం వగైరాలు నేర్పారు.

నటులందరూ ఉత్సాహవంతులు, సమర్థులు. ఆసక్తితో అన్నీ నేర్చుకున్నారు. కష్టపడి సాధనచేశారు.

ఈ కృషి అంతా కలిసి అత్యంత మనోహరమైన "తేనెమనసులు" రూపం దాల్చింది.

చిట్టి : పురుషుడు నేనై పుట్టాలి
ప్రకృతే నీవై రావాలి
ఇరువురి మనసులు కలవాలి - ఆ
కలయిక కళకళ లాడాలి.... ॥పురుషుడు॥

భాను: పుడమే నేనై పుట్టాలి
ఒడిదుడుకులను ఓర్వాలి
కడలిని నదినీ కలపాలి - ఆ
కలయిక కళకళ లాడాలి.... ॥పుడమే॥

చిట్టి : మెరమెరలాడే వయసు నేనై
మిసమిసలాడే సొగసు నీవై
వెల్లువలాగా వెన్నెలలాగా
ముల్లోకాలను ముంచాలి ॥పురుషుడు॥

భాను : పై మెరుగులకే పరవశమయ్యే
పరువానికి పగ్గంవేసి
పగ్గం పట్టిన కన్నెమనసులో
లోతులు తెలిసి మసలాలి ॥పుడమే॥

రాజు : దేవుడు నేనై పుట్టాలి
దేన్నో తాను ప్రేమించి



ఆడదాని మనసంటేనే
విషమని తెలిసీ ఏడ్వాలి ॥దేవుడు॥

గాజువంటి హృదయం తనది
జాతివంటి నాతికి తగిలి
ముక్కలుచెక్కలుగా పగిలి
నెత్తురు కన్నీరవ్వాలి ॥దేవుడు॥

తెల్లనివన్నెదాన, విరి తేనియలూరు మనస్సుదాన, నీ
వెళ్ళినదారిలోన వినువీధిని, భూమిని, సాగరాన, నా
వల్లభు డెచ్చటైన కనవచ్చెనె? వేదన తీర నాకు యే
చల్లని మాట చెప్పమనె? చప్పున చెప్పవె రాజహంసమా!

అది పురాణ యుగము దమయంతినాడు
భాషలన్నియు తెలిసిన వారు వారు
నేను నీ భాష తెలియనిదాన గాన
మనిషి భాషలో మావారి మాట చెపుమ.

రచన: దాశరథి
గానం: సుశీల

ఎవరో ఎవరో నీవాడు
ఎరుగను ఎరుగను నీతోడు
చుక్కల వీధిని వస్తుంటే
తారల ఊసులు విన్నానే
కలువల కన్నులు గలవాడు
చలువల మనసే గలవాడు
వెన్నెల నవ్వుల వెలిగేవాడు



వస్తున్నాడని అన్నారే ?
వాడే నీవాడా ? వాడే నీవాడా ? ॥ఎవరో॥

నీటిబాటలో వస్తుంటే
నదీకన్యల నాట్యంచూశా
పొంగే బంగరు ప్రాయంవాడు
అలలే హారంగా గలవాడు
అంతుదొరకనీ హృదయంవాడు
వస్తున్నాడని అన్నారే
వాడే నీవాడా ? వాడే నీవాడా ? ॥ఎవరో॥

పూలవాడలో వస్తుంటే
మల్లె, జాజి, మందారం
నే ముందంటే నే ముందంటూ
తగవులాడగా విన్నానే
తేనెలు దోచే తీయనివాడు
వస్తున్నాడని అన్నారే
వాడే నీ వాడా ? వాడే నీ వాడా ?



నటులు :

రామమోహన్ : చిట్టిబాబు
కృష్ణ : బసవరాజు
వెంకటేశ్వరరావు : రంగనాథం
కోనేశ్వరరావు : శ్రీనివాసరావ్
చలపతిరావు : వీరభద్రం
జి. ఎస్. ఆర్. మూర్తి : నరసరాజు
సంధ్యారాణి : సీత
సుకన్య : భానుమతి
పుష్పకుమారి : వరలక్ష్మి
వాణీబాల : జానకమ్మ
రాధాకుమారి : నాగరత్నం
బేబీ రోజారాణి : చిన్ని

ఇంకా

జి. వి. సుబ్బారావు : ఆఫీసు మేనేజర్
కె. వి. చలం : జి. డి. అండ్ కో. ప్రొపయిటర్
గరిమెళ్ల రామమూర్తి : లాయర్
చంద్రశేఖరరావు : నరసింహాచారి
ఎం. రామదాసు : చెవిటివాడు
ఓ. రామ్మూర్తి : రామదాసు
సి. హెచ్. కబీర్‌దాస్ : వస్త్ర వ్యాపారి
ఎస్. వాసుదేవరావు : మార్వాడి
సరిత : సరిత
ఆనందమోహన్ : బ్యాంక్ గుమాస్తా



టెక్నీషియన్‌లు:

కథ : ముళ్ళపూడి వెంకటరమణ

కె. విశ్వనాథ్, కె.ఆర్.కె. మోహన్

మాటలు : ఆచార్య ఆత్రేయ, కె. విశ్వనాథ్

పాటలు : ఆచార్య ఆత్రేయ, దాశరథి

సంగీతం : కె. వి. మహదేవన్

నేపథ్యగానం : పి. సుశీల

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్

నృత్యాలు : హీరాలాల్

కళ : జి. వి. సుబ్బారావు

మేకప్ : కె. నాగేశ్వరరావు

దుస్తులు : పి. రామకృష్ణ


శిరోజాలంకరణ : సుందరం

ఛాయాగ్రహణ

దర్శకుడు : పి. యస్. సెల్వరాజ్

కామెరా : పాచ్చూ

స్పెషల్ ఎఫెక్ట్స్ : మదన్‌మోహన్



రికార్డింగ్

పాటలు : రంగస్వామి, వి. శివరాం, మాణిక్యం, రామనాథన్
మాటలు : జి. జి. కె. గోఖలే
రీ రికార్డింగ్ : స్వామినాథన్
కలర్ ఫొటోలు : కళాక్షేత్ర కలర్ లాబ్
స్టిల్స్ : సత్యం (జైహింద్ స్టుడియోస్)
ఈస్ట్మన్ కలర్ : రాజన్ (జెమినీ కలర్ లేబరేటరీస్, మద్రాసు)
రాజహంస నృత్యం : జయశ్రీ
కళ : తోట
దుస్తులు : అచ్యుతం

సహాయకులు

దర్శకత్వం : పి. నాగాంజనేయులు, టి. మాధవస్వామి, వీణ,శ్రీనివాసరావు
ఛాయాగ్రహణం : రామకృష్ణ, హరనాథ్
శబ్దగ్రహణం : దర్శన్‌సింగ్, సోమయ్య
సంగీతం : పుహళేంది
మేకప్ : మూర్తి
ఎడిటింగ్ : ఆదుర్తి హరనాథ్, జి.జి. కృష్ణారావు
కళ : జె. సూర్యనారాయణ
దుస్తులు : పి. నాగరాజారావు







ఔట్‌డోర్ యూనిట్: ప్రసాద్ ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్,
మద్రాసు

ప్రొడక్షన్: వి. సి. గణేశన్

ఆఫీసు నిర్వాహకుడు: వెంకటాచలం

స్టూడియో: శ్రీ సారథీ స్టూడియోస్
(హైదరాబాదు)

సమర్పణ: పాల్స్ & కో.

ఎడిటర్: టి. కృష్ణ

కో డైరెక్టర్: కె. విశ్వనాథ్

డిస్ట్రిబ్యూటర్స్:

శ్రీ ఫిలింస్, (విజయవాడ)

నిర్మాత:

సి. సుందరం

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:

ఆదుర్తి సుబ్బారావు

ఈస్ట్‌మన్ కలర్‌లో
తొలి తెలుగు సాంఘికం

Printed at Madras Job Press, Madras-2


దర్శకుడు ఆదుర్తిసుబ్బారావు
నిర్మాత సి.సుందరం
సంగీతం మహదేవన్
శ్రీఫిలింస్ విడుదల
BM
బాబూమూవీస్ వారు సగర్వంగా సమర్పించు
తేనెమనసులు
ఈస్ట్మన్ కలర్
వెల
20
పైసలు